

మంత్రి హరీశ్‌రావుతో బీఆర్ఎస్ నాయకుడు నర్సింగరావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్‌అర్బన్, మార్చి 6: గజ్వేల్ బీఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. సీనియర్ నాయకుడు కల్యాణ్‌కర్ నర్సింగరావు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డితో కలిసి మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మల్లేశంగౌడ్, బాకిస్వామి ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరామర్శ

నంగునూరు, మార్చి 6: మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు గోనెపల్లి యాదరిగి గౌడ్ భార్య కనుకవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పార్టీపరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదేశాల మేరకు తక్షణ సాయం కింద రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, వేముల వెంకట్‌రెడ్డి, రాగుల సారయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగం గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పాపయ్య మరణం తీరనిలోటు

బెజ్జంకి, మార్చి 6: మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ సభ్యుడు అయిల పాపయ్య మరణం పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. పాపయ్య అంత్యక్రియల్లో పాల్గొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, సంజీవరెడ్డి, శేఖర్‌బాబు ఉన్నారు. పాపయ్య(65) కొంతకాలంగా బోదకాలు వ్యాధితో బాధ పడుతూ మంగళవారం నొప్పి తీవ్రంకావడంతో మన స్థాపనాకి గురై పురుగల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్

పాపయ్య మృతదేహంపై పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలకిషన్

ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి బుధవారం మరణించినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. మృతుడి భార్య తార ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్

- ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్

గజ్వేల్, మార్చి 6: కేసీఆర్ సర్కార్ హయాంలో నియోజకవర్గ పరిధిలో దెబ్బతిన్న గ్రామాల రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో గజ్వేల్ అభివృద్ధిలో దూసుకుపోయిందని, గజ్వేల్ ప్రాంత కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే సీఎం రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి తెచ్చి గతంలో ఇచ్చిన అభివృద్ధి పనులను కొనసాగేలా చూడాలన్నారు. అహ్మదీపూర్ నుంచి కొల్గూర్ వరకు రూ.9.8కోట్లు, మీనాజిపేట నుంచి బస్వాపూర్ వరకు రూ.3కోట్లు, రాజీవ్ రాహదారి నుంచి ముట్రాజ్‌పల్లి మీదుగా గజ్వేల్ వరకు రూ.30కోట్లు, మర్కూక్ నుంచి నారాయణపూర్ వరకు రోడ్ల మరమ్మతులు, నిర్మాణాల కోసం మంజూరైన రూ.23కోట్ల నిధులను రద్దు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైందికాదని, కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని హితవు పలికారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

హుస్నాబాద్‌టౌన్, మార్చి 6: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా 2, 3, 19 వార్డులో బుధవారం తడి, పొడిచెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బేసిల్ ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో పారిశుధ్యంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పొడిచెత్తను రీసైక్లింగ్‌కోసం పంపిస్తున్నామని, తప్ప నిసరిగా ఇంట్లోనే చెత్తను వేరుచేసి ఇవ్వాలని కోరారు. స్వచ్ఛ హుస్నాబాద్‌గా మార్చేందుకు ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. కార్య

తడి, పొడిచెత్త బుట్టలు అందజేస్తున్న వైస్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

క్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, కౌన్సిలర్లు బొజ్జ హరీశ్, బోజు రమాదేవి, గోవిందు, రవి, దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, బేసిల్ ఫౌండేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు సుద్దాల ఉదయ్ పాల్గొన్నారు.

దుబ్బాక తైబజార్‌కు వేలం

దుబ్బాక టౌన్, మార్చి 6: దుబ్బాక తైబజార్‌కు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బుధవారం వేలంపాట నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వనిత, కమిషనర్ రమేశ్‌కుమార్ సమక్షంలో జరిగిన వేలం పాటలో తైబజార్‌ను రూ.11 లక్షల 10 వేల 500లకు ఆస రాజు దక్కించుకోగా, రూ.19 లక్షల 60 వేలానికి జంగం గణేశ్‌గౌడ్(గజ్వేల్) పశువుల సంతను దక్కించుకున్నారు.

ఎల్ ఆర్ఎస్ ఫీజును రద్దు చేయాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, మార్చి 6: కాంగ్రెస్ సర్కారు ఎల్ఆర్ఎస్ పేరుతో అధికంగా ఫీజులు వసూలు చేసి, సామాన్యులపై ఆర్థికభారం మోపేందుకు సిద్ధమైందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. పార్టీ పిలుపుమేరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేస్తూ జనగామ నియోజకవర్గ కేంద్రంలో గులాబీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్‌పై మాట మార్చిందని ఆరోపించారు. మాయమాటలతో రూ.20వేల కోట్లు వసూలు చేసేందుకు కుట్ర పన్నిందన్నారు. దీనివల్ల రాష్ట్రంలో 25లక్షలకు పైగా కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట, మార్చి 6: కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఎల్ఆర్ఎస్‌ను ఉచితం చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరిట ఫీజు వసులు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. సిద్దిపేటలో మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, నాయకుడు పాల సాయిరాం ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ యాజమాన్య సంఘాలు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బుధవారం సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.



జనగామ: ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

దుబ్బాకలో..

దుబ్బాక టౌన్, మార్చి 6: ఎన్నికల సమయంలో ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ మంత్రులు, నేడు ఎల్ఆర్ఎస్‌కు ఫీజు వసూలు చేయడం దారుణమని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా భూంరెడ్డి ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ ఫీజుకు వ్యతిరేకంగా బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, స్వామి, బాలకృష్ణ, బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 6: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ రద్దు చేయకుండా ప్రజలపై ఆర్థిక భారం మోపడాన్ని నిరసిస్తూ గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు.

దుబ్బాకలో ధర్నాలో పాల్గొన్న చైర్‌పర్సన్ వనిత, కౌన్సిలర్లు, నాయకులు

సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

కరీంనగర్ సభను విజయవంతం చేయాలి

హుస్నాబాద్, మార్చి 6: కరీంనగర్‌లో ఈ నెల 12న నిర్వహిస్తున్న బీఆర్ఎస్ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన హుస్నాబాద్ పట్టణ, మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ గ్రౌండ్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల శంఖారావ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి సభకు విజయవంతం చేయాలని కోరారు. కరీంనగర్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయనున్న వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

హుస్నాబాద్‌లో మహిళా ప్రయాణికులను సన్మానిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

మహిళా ప్రయాణికులకు సన్మానం

హుస్నాబాద్, మార్చి 6: హుస్నాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడంతో పాటు 2023-24 సంవత్సరానికి బెస్ట్ ఈఏకే తెచ్చిన మహిళా కండక్టర్లను శాలువాలతో సన్మానించారు. అనంతరం హుస్నాబాద్ బస్టాండ్‌లో మహిళా ప్రయాణికులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాల్లో డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ శ్రీధర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ నర్సయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

గజ్వేల్, మార్చి 6: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో బుధవారం మహిళ ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గజ్వేల్ కోర్టు జడ్జి ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశశి పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించాలి

మిరుదొడ్డి, మార్చి 6: రాష్ట్ర ప్రభుత్వం కొండ పోచమ్మ ప్రాజెక్టు కింద ఉన్న 13వ ప్యాకేజీ కాల్వలను వెంటనే పూర్తి చేసి వ్యవసాయానికి సాగునీరు అందించాలని డిమాండు చేస్తూ బుధవారం అల్వాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రైతులు ధర్నా చేపట్టారు. దీంతో కొన్ని నిమిషాలపాటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ హయాంలో సాగు, తాగు నీటికి ఢోకా ఉండేది కాదన్నారు. ప్రాజెక్టులు నిర్మించి చెరువులు, కుంటలు నింపి పంటపొలాలకు నీరందించారని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కొండ పోచమ్మ ప్రాజెక్టు కింద ఉన్న కాల్వలను త్వరితగతిన నిర్మించి సాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న తహసీల్దార్ వీరేశ్, ఎస్ఐ పరశురాములు చేరుకొని రైతులను సముదాయించడంతో రైతులు ధర్నా విరమించారు.

అల్వాలలో ధర్నా చేస్తున్న రైతులు

పోతారం(ఎస్)లో..

హుస్నాబాద్‌రూరల్, మార్చి 6: మండలంలోని పోతారం(ఎస్) పరిధిలోని బైరాన్ చెరువు తూమును పూర్తిగా తెరిచి సాగు నీరందించాలని కోరుతూ బుధవారం నాగారం, మహ్మదాపూర్ గ్రామాల రైతులు హుస్నాబాద్ తహసీల్దార్ రవీందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలంలో వర్షాలు సరిగా లేక భూగర్భ నీటి మట్టం తగ్గిందని, వ్యవసాయ బావుల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఈ విషయంపై అధికారులను వివరణ కోరగా తూమును కొంత మేర వరకు మాత్రమే విడిచామని తెలిపారు. దిగువ ప్రాంతానికి చెందిన సుమారు 30 మంది రైతులకు సంబంధించి సాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ ఓఎస్డీగా ముత్యంరెడ్డి

గజ్వేల్, మార్చి 6: మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యుడు కేసీఆర్ ఓఎస్డీగా ముత్యంరెడ్డి నియమితులయ్యారు. గతంలో గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారిగా పనిచేసిన ముత్యంరెడ్డిని కేసీఆర్ ఓఎస్డీగా నియమించడంతో బుధవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయం వద్ద ముత్యంరెడ్డిని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు శాలువతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

గజ్వేల్‌లో ముత్యంరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

భక్తుల కొంగుబంగారం 'స్వయంభూ రాజేశ్వరస్వామి'

- నేటి నుంచి మహాశివరాత్రి వేడుకలు
- జాతర నిర్వహణపై ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

హుస్నాబాద్, మార్చి 6: భక్తుల కొంగుబంగారంగా పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర స్వామి విరాజిల్లుతున్నాడు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో వెలిసిన స్వయంభూ రాజేశ్వరస్వామి 28 ఏండ్లుగా భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామిగా పూజలందుకుంటున్నాడు. మహాశివరాత్రి వేడుకలు ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు ఘనంగా జరుగుతాయి. 7వ తేదీన గణపతి పూజ, రుద్రాభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేస్తారు. 8వ తేదీ మహాశివరాత్రి రోజు ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 12గంటలకు లింగోద్భవ కార్యక్రమం,9వ తేదీన రుద్రాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణతో ఉత్సవాలు ముగుస్తాయి. పొట్లపల్లి జాతరకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 8 ఉదయం నుంచి రాత్రి వరకు హుస్నాబాద్ నుంచి నిరంతరం ఆర్టీసీ బస్సులు నడుస్తాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చలువ పందిళ్లు వేస్తున్నారు. క్యూలో వెళ్లేందుకు బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ సంస్థల సహకారంతో తాగునీటి వసతి కల్పిస్తున్నారు. జాతర స్థలం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమిస్తున్నారు. ఈసారి ఆలయం సమీపంలో మరుగుదొడ్లు సైతం నిర్మించారు. రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక అధికారులతో ఆలయంలో ఇప్పటికే జాతరపై సమీక్ష నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 6: కొండపాక మండలంలోని ఖమ్మంపల్లిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని బుధవారం ఎంపీటీసీ యాదగిరి, బీఆర్ఎస్ నాయకుడు శంకరయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 1061 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించారని ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టలేదని వాపోయారు. అధికారులు స్పందించి కబ్జా భూమిని కాపాడాలన్నారు.

టీపీసీసీ అధికార ప్రతినిధి ఫ్లెక్సీల చించివేత

చేర్యాల, మార్చి 6: కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు, స్వాగతం తెలియజేస్తూ టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి యువసేన నాయకులు రెండు రోజుల క్రితం చేర్యాల-కొమురవెల్లి ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. సీఎం రేవంత్‌రెడ్డి సమీప బంధువైన టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి యువసేన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో కేవలం మొగుళ్ల కనిపిస్తున్న ఫొటోను మాత్రమే చించివేయడంతో ఆయన అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొగుళ్ల యువసేన సీఎం రేవంత్, మంత్రులు పొన్నం, కొండా సురేఖ, మొగుళ్ల రాజిరెడ్డితో ఫ్లెక్సీలు తయారుచేయించి వాటిని రోడ్డుకు ఇరువైపులా ఈనెల 5న ఏర్పాటు చేశారు. వాటిని బుధవారం వరకు మొగుళ్ల రాజిరెడ్డి ఫొటోను మాత్రమే గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. దీంతో మొగుళ్ల యువసేన సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్‌లో రాజిరెడ్డికి పడని వర్గం ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చిని పలువురు చర్చించుకుంటున్నారు.

యువసేన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో మొగుళ్ల రాజిరెడ్డి ఫోటో చించివేసిన ఫ్లెక్సీ

కొత్త రేషన్ కార్డులు మంజూరుచేయాలి

బెజ్జంకి, మార్చి 6: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ నిర్మల అధ్యక్షతన సమావేశం జరగ్గా, శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీల కోసం కొత్తగా రేషన్ కార్డు లేనివారి పరిస్థితి ఏమిటని, గ్రామాల్లో చాలా మందికి జీరో కరెంట్ బిల్లు రావడం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. గృహలక్ష్మి పథకానికి కుటుంబంలో ఎవ్వరు పేరున సిలిండర్ ఉన్నా పథకం వర్తింపజేయాలని, కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం లేదని సభ్యులు అధికారులను నిలదీశారు. గుగ్గిళ్ల శివారులో నిర్మించే ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని ఎంపీటీసీ సభ్యుడు కొమిరే మల్లేశం తీర్మానం ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మప్ప, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

గృహజ్యోతి దరఖాస్తులకు బారులు

కొంతమందికే ఫారాలు ఇవ్వడంపై ప్రజల ఆగ్రహం

సిద్దిపేట, మార్చి 6: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం తెల్లరేషన్ కార్డులున్న వారందరికీ వర్తింపజేశామన్న ప్రభుత్వ మాటలు డొల్లగానే కనబడుతున్నాయి. 200యూనిట్ల వరకు జీరో బిల్లుల కోసం ప్రజా పాలనలో దరఖాస్తున్నా వర్తించడంలేదని ప్రజలు వాపోతున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి తమకు కరెంట్ బిల్లులు వేశారని ఆరోపిస్తున్నారు. ఈ పథకాన్ని కొంత మందికిమాత్రమే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాలావరకు విద్యుత్ అధికారులు జీరో బిల్లులకు బదులు మామూలు బిల్లు ఇచ్చారని వాపోతున్నారు. దీంతో ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ప్రజాపాలన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు మరోసారి దరఖాస్తులను తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో బుధవారం జీరో బిల్లు, రూ.500కే సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు బారులు తీరారు. ఎండలోనూ క్యూలైన్లో నిలబడి దరఖాస్తులను అందజేశారు.



సిద్దిపేట మున్సిపల్‌లో దరఖాస్తులు ఇచ్చేందుకు క్యూలో ప్రజలు

జీరో బిల్లు రాలే..

ప్రభుత్వం జీరో బిల్లు కోసం గతంలోనే విద్యుత్ అధికారులకు తెల్లరేషన్ కార్డు, కరెంట్ బిల్లు, ఆధార్‌కార్డు అందజేశాం. ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకున్నారని విద్యుత్ అధికారులు చెప్పారు. తీరా చూస్తే ఇప్పుడు జీరో బిల్లు రాలేదు. అందుకే మళ్లీ దరఖాస్తు చేసుకుంటున్న. దరఖాస్తులను కొందరికి మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వం ఈ పథకాన్ని అందరికీ వర్తింపజేయాలి.

– రాంరెడ్డి, 1వ వార్డు, సిద్దిపేట

స్వామివారి సన్నిధిలో ఎంఎస్‌కే ప్రసాద్

'మల్లన్న'ను దర్శించుకున్న మాజీ క్రికెటర్

చేర్యాల, మార్చి 6: కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని భారత మాజీ క్రికెటర్, బీసీసీఐ సెలక్షన్ కమిటీ మాజీ చైర్మన్ ఎంఎస్‌కే ప్రసాద్ బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు తాళ్లపల్లి రమేశ్, అల్లం శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంఎస్‌కే ప్రసాద్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జై వాసవి, ఆర్‌జే గ్రూప్స్ చైర్మన్ భాస్కర్‌రాం గుప్తా, వేణు, రాజు, అవుశెర్ల కిశోర్ ఉన్నారు.

ఏడో వారం ఆదాయం రూ.36,13,367

చేర్యాల, మార్చి 6: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఏడో ఆదివారం సందర్భంగా రూ.36,13,367ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్జిత సేవలు, గదులు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా శనివారం రూ.2,82.975, ఆదివారం రూ. 29,44,170, సోమవారం రూ. 3,86,222 ఆదాయం వచ్చిందన్నారు. వారితో ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్,ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికార్జున్, కమిటీ సభ్యులు, అర్చకులు, ఒగ్గుపూజారులు, సిబ్బంది ఉన్నారు.

హుస్నాబాద్ సీఐగా శ్రీనివాస్

హుస్నాబాద్, మార్చి 6: హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కె.శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన ఎర్రల కిరణ్ బదిలీపై సిద్దిపేటకు వెళ్లగా ఆయన స్థానంలో శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.

జాతర ఉత్సవ కమిటీ సభ్యుడిగా వెంకటరమణ

హుస్నాబాద్‌టౌన్, మార్చి 6: రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడలోని రాజరాజేశ్వర ఆలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యుడిగా హుస్నాబాద్‌కు చెందిన పడ్డిపల్లి వెంకటరమణను ప్రభుత్వం నియమించింది. ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, దక్షిణ మధ్య రైల్వే వినియోగదారుల బోర్డు సభ్యుడిగా వెంకటరమణ గతంలో పనిచేశారు. కాంగ్రెస్‌లో అంకితభావంతో పనిచేస్తున్న వెంకటరమణను శివరాత్రి జాతర ఉత్సవ కమిటీ సభ్యుడిగా నియమించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ జాతర ఉత్సవ కమిటీ సభ్యుడిగా నియమించడంపై బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు రమణ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

గజ్వేల్‌అర్బన్, మార్చి 6: గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్‌మేళా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన పిరమల్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు భావన, క్లస్టర్ మేనేజర్ రవి, మునావర్ జాబ్‌మేళాలో విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 150మందిలో అ